# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- 1030 మంది బీఆర్ఎస్‌లో చేరిక
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



జామ్‌లో యాదవ కులస్తులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

సారంగాపూర్, నవంబర్ 7 : పదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జామ్ గ్రామానికి చెందిన యాదవ కులస్తులు 500, బండరేవుతండాకు చెందిన 30, జామ్ గ్రామానికి యూత్ సభ్యులు 50, సోనాపూర్‌తండాకు చెందిన 450 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూడండి, గత రెండు పర్యాయాలుగా మీ వాడిగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించారని, ఈ అభివృద్ధి ఇలాగే జరగాలంటే మూడోసారి తప్పకుండా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ నల్లా వెంకట్‌రాంరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిర నారాయణరెడ్డి, సర్పంచ్ మురళీకృష్ణ మహిపాల్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కండెల భోజన్న, ముద్రం దినేశ్, బోసాని భోజన్న, నిన్నోల్ల నర్సయ్య, ముండల రమేశ్, ప్రకాశ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### పని చేసే ప్రభుత్వాన్ని గెలిపించండి

సోన్, నవంబర్ 7 : ఎమ్మెల్యేగా మహేశ్వర్‌రెడ్డి పాలించినప్పుడు చేయలేని అభివృద్ధిని కేసీఆర్ నాయకత్వంలో చేశామని నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. సోన్ మండలం న్యూవెల్మల్ బొప్పారం, సంగంపేట్, కూచన్‌పెల్లి, సాకెర, కడ్తాల్, గంజాల్, సోన్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో మహిళలు, యువకులు, రైతులు అల్లోలకు మద్దతుగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఎలా మారిందో రాకముందు ఎలా ఉండేనో కళ్ల ముందే కనబడుతుందని తెలిపారు. రూ. 200 ఉన్న పింఛన్‌ను రూ. 2,016కు పెంచడం, రాబోయే రోజుల్లో రూ. 5వేలకు పెంచుతామన్నారు. పింఛన్లు రాని మహిళలకు జీవనభృతి కింద రూ. 3వేలు చెల్లిస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 పెంచిందని దానిని రూ.400, గృహలక్ష్మి పథకం కింద అర్హులైన వారికి రూ. 3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇటువంటి పథకాలు ఎక్కడ కూడా అమలు చేయడం లేదని ఆయన గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆగిపోతాయని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి గెలుపు కోసం చిన్నారుల సాయం...

సాకెర గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి హరిణి, చైత్ర అనే చిన్నారులు తాము దాచుకున్న కిడ్డీ బ్యాంక్‌లో డబ్బులను అందించి బీఆర్ఎస్ పార్టీ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మోహినొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బర్మగంగాదాస్, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, మండల ఇన్‌చార్జిలు ఆనంద్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, హరిత శ్రీనివాస్, మారి విలాస్, సుప్రజ, వినోద్, దాసరి శ్రీనివాస్, దాసరి రాజేశ్వర్, ప్రదీప్, ఆరె రాము, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముథోల్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటా

- మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన డా. కిరణ్ కొమ్రెవార్



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న డా. కిరణ్ కొమ్రెవార్

భైంసా, నవంబర్ 7 : ముథోల్ నియోజకవర్గానికి చెందిన డా. కిరణ్ కొమ్రెవార్ 1500 ల మంది కార్యకర్తలతో కలిసి మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డిని గెలిపిస్తే ముథోల్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాలని డా. కిరణ్ కుమార్ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన నాయకులతో బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

నేరడిగొండ, నవంబర్ 7 : ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండకు బీజేపీ నాయకులు జాదవ్ పవన్ కళ్యాణ్, రాథోడ్ పవన్‌తో పాటు మరికొందరు కార్యకర్తలు ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

- ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో యువకులు చేరిక



భైంసా : ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

భైంసా, నవంబర్ 7: అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి కుంటాల మండలం సేవాలాల్‌తండా, డొంగుర్గాం గ్రామానికి చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుచ్చన్న, దత్తు, వెంకటేశ్, ప్యాట మహేశ్, ఒడ్నం అనిల్, ప్రవీణ్, మక్బుల్, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆదరించండి

కుభీర్, అక్టోబర్ 7 : ముథోల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గడ్డిగారి విఠల్ రెడ్డి కోరారు. మండలంలోని గొడ్సర గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలువురు స్వచ్ఛందంగా పార్టీలో చేరారు. అలాగే గోడ్సర గ్రామాన్ని సందర్శించారు. ఆయనకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆత్మీయంగా పలకరించి మా ఓటు కారు గుర్తుకు వేస్తామని ఆనందంగా ఓటర్లు చెప్పడంతో సంబుర పడిపోయారు. అనంతరం సాంగ్వి, పాంగ్ర, బాకోట, సౌన గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల నాయకులు ఎన్నీల అనిల్, తూము రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్, పానాజీ విజయ్ కుమార్, దాసరి మల్లారెడ్డి, బాబు, కళ్యాణ్, రమేశ్, శ్రావణ్, దత్తహరి పటేల్, దత్తుగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



కుభీర్ : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న విఠల్‌రెడ్డి

# కాంగ్రెస్, బీజేపీ నాయకులను నిలదీయాలి

- ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న
- బేల మండలంలో ఎన్నికల ప్రచారం



జైనథ్: బేల మండలం మణియార్‌పూర్‌లో మాట్లాడుతున్న ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

జైనథ్, నవంబర్ 7 : ఎన్నికల ప్రచారం కోసం గ్రామాలకు వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను వారు చేసిన అభివృద్ధి పనులపై నిలదీయాలని ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. బేల మండలం సాంగిడి, బెదోడ, కాంగార్‌పూర్, గూడ, మణియార్‌పూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు జోగు రామన్నకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కేంద్రంలో బీజేపీ విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో ప్రయోజనం పొందాలని చూస్తున్నదని మండిపడ్డారు. ప్రధాని మోదీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని మహిళలకు జనధన్ బ్యాంకు ఖాతాల్లో వేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం, నిరుద్యోగులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టారన్నారు. రెండు పార్టీల నాయకుల మాయమాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. పది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేశారని సూచించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలు త్వరలో అందజేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ఎన్నుకోవాలని, కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రౌతు మనోహర్, నాయకులు గంభీర్‌ఠాక్రే, పవార్, ప్రమోద్‌రెడ్డి, సర్పంచ్ తేజ్‌రావ్ వడ్కర్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

ఎదులాపురం, నవంబర్ 7 : 65 ఏళ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదని, ప్రస్తుతం ఆ పార్టీ నేతలు మరోక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ప్రజల ముందుకు రావడం సిగ్గుచేటని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఖుర్షిద్‌నగర్, తాటిగూడ, రాంనగర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 400 మంది నాయకులు, కార్యకర్తలు, రణదివ్యనగర్‌కు చెందిన పల్వార్ యూత్ సభ్యులు చిట్టు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జోగు రామన్న గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ, నాయకులు భూమన్న, భాస్కర్, సాంబజీ, దయాకర్, అశోక్, సతీశ్, రవి కిరణ్, పర్వీన్ ఫేరోజ్, బుట్టి శివకుమార్, గంగారెడ్డి, సలీం, తదితరులు పాల్గొన్నారు.



ఎదులాపురం : రాంనగర్‌లో చేరిన యువకులకు, మహిళలకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న